



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు 9


# అసలు ఎన్నికలు జరిగేనా..?

## అందరి నోటా అదే మాటా

- తారుమారైన రిజర్వేషన్లు
- కొందరికి ఆశ, ఇంకొందరికి నిరాశ
- రాజకీయ భవిష్యత్తుపై సమాలోచనలో పడ్డ నాయకులు
- తలలు పట్టుకుంటున్న హేమాహేమీలు
- సొంత పార్టీలో భిన్న స్వరాలు..
- వద్దురా నాయన ఈ రాజకీయాలు అంటున్న నాయకులు




అందరి నోట.. అదే మాట.. అసలు ఎన్నికలు జరుగుతాయా..? ఆ రాష్ట్రంలో ఇలా జరిగింది. ఈ రాష్ట్రంలో ఇలా జరిగింది. సామాన్యుడి నుంచి ప్రజా ప్రతినిధుల వరకు అదే మాట.. అదే చర్చ.. దాదాపు ఎన్నికలు జరగపోవచ్చన్న దిశగానే చర్చలు ఒకవైపు జరుగుతున్నాయి.. మరో వైపు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఆశావాహులకు చావు దెబ్బ కొట్టాయి.. అనుకున్న రిజర్వేషన్లు రాక కండ్లు తేలేసిన అనేకమంది కొన్ని నెలలుగా గ్రామాలలో ఆర్థికంగా తాము పెట్టిన పెట్టుబడిని తెలుసుకొని కంగారు పడుతున్నారు.


మండల పరిషత్ కార్యాలయం, మంచాల

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : ఫలితం లేని కష్టం, రిజర్వేషన్ల పుణ్యమా అని అవి పనికి రాకుండా పోయాయి అన్న బాధ అనేకమందిని కృంగదీస్తుంది... అక్టో బర్ 8న ఏమి జరుగుతుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. అప్పటిదాకా వేచి చూడాలంటూ కొంతమంది రాజకీయ నాయకులు అభి ప్రాయపడుతున్నారు. మిగతా 2లో

## వికారాబాద్ దసరా ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి లో జరిగిన దసరా ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఆలంపల్లి శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి ఆయన పట్టు వస్త్రాలు సమర్పించి, అశ్వవాహనంపై ఊరేగిన అనంత పద్మనాభ స్వామి పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు.అనంతరం శమిపూజ నిర్వహించారు.అనంతరం బోనమ్మ గుళ్ళ వద్ద రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఉత్సవాలలో గడ్డం అనన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి నెంబర్ల దందా

- ఇంటి నెంబర్లు ఇవ్వడానికి ఒక్కో ఇంటికి ఒక్కొక్క లెక్క ఉంది ఇంటి నెంబర్లు ఇవ్వడానికి లక్షల్లో వసూలు చేస్తున్నారని హిరంగంగానే ఆరోపణలు చేస్తున్న బాధితులు
- బిల్ కలెక్టర్ల నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ వాటా




గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పనికి చేతులు తడపనిదే పని జరగడం లేదని మండి పడు తున్నారు. ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడం వలన అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని బాధితులు ఆక్రోషం వెళ్లగక్కుతున్నారు.

మిగతా 2లో

## తాండూరులో జరిగిన దసరా వేడుకల్లో రగడ

- కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ మండి పడ్డ విఠల్ నాయక్
- ఔట్ డేటెడ్ నేతలు కొందరు ముందుగా వచ్చి కూర్చోవడంతో రగడ
- ఇదేమి పద్ధతి అంటూ పలువురు మండిపాటు



తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 3): తాండూరు పట్ట ణంలోని పాత తాండూరులో గల బోనమ్మ దేవాలయం దగ్గర రెండు రోజుల క్రితం జరిగిన దసరా పండుగ వేడుకల్లో రగడ నెల కొంది.ప్రతి ఏటా మాది రిగానే హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ దసరా వేడుకలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది.ఈసారి కూడా వేడుకలు ఘనంగా చేపట్టారు .వేదికపైకి పిలువ కపోవడం, అక్కడ కుర్చీ కూడా వేయకపోవడంతో మిగతా 2లో

# అసలు ఎన్నికలు జరిగేనా.?




**మొదటిపేజీ తరువాయి...** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం , ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పిటీసీ, జిల్లా పరిషత్ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రతిపాదించడం ఆశావాహులను తీవ్ర నిరాశకు గురి చేసింది. హైకోర్టులో రిజర్వేషన్ల విషయమై జారీ చేసిన జీవోపై విచారణ కొనసాగుతున్నప్పటికీ ఎన్నికల సంఘం ప్రకటించిన రిజర్వేషన్లు మాత్రం ఆశావాహులకు మింగుడు పడడం లేదు. కొందరు నాయకులు వివిధ పార్టీలలో మొదటి నుండి క్రియాశీలకంగా పనిచేస్తూ స్థానిక సంస్థలలో పోటీ చేసి పదవులను దక్కించుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ.. రిజర్వేషన్లు ప్రకటించగానే చూసిన ఆశావాహులు ఒక్క సారిగా ముక్కుపై వేలేసుకున్నారు. అంచనాలు, పరిస్థితులు ఆశావాహులను రిజర్వేషన్లు తారుమారు చేశాయి. ముఖ్యంగా జనరల్ కేటగిరికి చెందిన ఆశావాహుల పరిస్థితి అయోమయంలో పడింది. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలను అంటిపెట్టుకొని అంతో ఇంతో ఖర్చు పెట్టుకొని అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తూ రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఆశించిన వారు డీలా పడిపోయారు. ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్లు అమలు చేస్తే పరిస్థితి ఏంటని ఆలోచనలో పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి.. మాకు పదవులను తీసుకొస్తాయి.. అని ఆశలు పెట్టుకున్న నాయకులను రిజర్వేషన్లు కోలుకోని దెబ్బతీశాయి. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే వ్యూహాలు రచించుకొని గ్రామీణ ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు చేస్తూ ఆర్థికంగా జేబులోంచి ఖర్చు పెడుతూ ప్రజల్లో తమ ప్రతిష్టను నిలబెట్టుకోవడం ఒక వైపు, అగ్ర నాయకుల చుట్టూ తిరుగుతూ వారి కనుసన్నల్లో ఉంటూ టికెట్ల విషయంలో తేడా రాకుండా చూసుకోవడం మరో వైపు, అంతా సవ్యంగానే జరిగిన రిజర్వేషన్లకు దగ్గరికి వచ్చేసరికి అంతా తారుమారైయింది. సొంత కాంగ్రెస్ పార్టీలోనే నాయకులు రిజర్వేషన్ల పట్ల భిన్న స్వరాలు కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని కష్టాల్లో కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటూ మరో పక్క, ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఏనాటికైనా ప్రజాప్రతినిధిగా గుర్తింపు ఇస్తుందని ఆశలు పెట్టుకున్న వారి ఆశలు రిజర్వేషన్ దెబ్బకు అడియాసలయ్యాయని మనోవేదన పడుతున్నారు. మండంలో మాత్రం ఆశావాహులు తీవ్ర నిరాశలో ఉన్నారు. వద్దురా నాయన ఈ రాజకీయాలు అంటున్నారు.

## మునగనూరులో ఘనంగా శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర అభిషేక ఆనంద ఆలయం గర్భాలయం ప్రధాన ద్వారం ప్రతిష్ట









తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 03) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతనతో మెలగాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర అభిషేక ఆనంద నిలయం ప్రధాన ద్వారం గడప పూజ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మహేష్ కుమార్ గౌడ్ హెూమం, కళ్యాణ మహెూత్సవం, పూర్ణహుతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని, మునగనూరులో నిర్మించే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మరో తిరుమల తిరుపతి దేవస్థానంలా తీర్చిదిద్దడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. పరిసర ప్రాంతల నుండి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, బొక్క భీం రెడ్డి, వేముల అమరేందర్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కాన్ఫరెన్స్‌కు అర్థశాస్త్ర ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : నేషనల్ కాన్ఫరెన్స్ కు ఆహ్వానించబడ్డ రాజేంద్రనగర్ (శంషాబాద్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి, అననుకూల వాతావరణ మార్పులు ఎక్కువగా సంభవించి, శ్రామిక మైగ్రేషన్ అధికంగా ఉన్న జిల్లా నుంచి అవకాశం రావడం మంచి పరిశోధనలకు ప్రోత్సాహం ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, తమిళనాడు రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీలో ఐ సి ఎస్ ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) స్పాన్సర్ షిప్ తో ఈనెల 9 ,10 తేదీల్లో చెన్నై లోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ కు ఆహ్వానం అందిందని షాద్నగర్ అధ్యాపకుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్" క్లైమేట్ చేంజ్ అండ్ రెన్యువల్ ఎనర్జీ సినర్జీస్ ఫర్ వికసిత్ బారత్ 2047" అనే అంశం మీద జరుగుతుందని తెలిపారు. ఈ నేషనల్ కాన్ఫరెన్స్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు వారి వారి అనుభవాలపై,పరిశోధనల పై రాసిన అంశాలపై ప్రసంగిస్తారని, ముఖ్యాంశాలను ప్రజెంట్ చేస్తారని తెలిపారు. తను కూడా “"క్లైమేట్ చేంజ్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ఇండియన్ ఎకనామి""" అనే అంశంపై పరిశోధన పేపర్ ను ప్రజెంట్ చేయబోతున్నానని అందులో ప్రస్తుతం వ్యవసాయ ,పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధిలో పర్యావరణ ప్రభావము, దాని నివారణకు సంబంధించిన అంశాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం దేశంలోని 70 శాతం మంది అన్ని రంగాల్లో,వాతావరణ విపరీత మార్పులకు ఏదో విధంగా ఎఫెక్ట్ అవుతున్న నేపథ్యంలో తాను రాసిన ఆర్టికల్ లో క్లైమేట్ చేంజ్ వల్ల భారతదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ప్రభావితం అవుతుంది అనే అంశాలను కాన్ఫరెన్స్ లో తెలుపబోతున్నానని చెప్పడం జరిగింది. నేషనల్ కాన్ఫరెన్స్ లో తను రాసిన ఆర్టికల్ ఎంపిక చేయడం ఇంకా ఇతర పర్యావరణ, సామాజిక అంశాల పట్ల పరిశోధనలకు ,అకాడమిక్ పరంగా ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఇలాంటి పరిశోధనల కోసం మన ప్రాంతం నుంచి ఇంకా ఎంతోమంది దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు.

## తాండూరులో జరిగిన దసరా వేడుకల్లో రగడ

**మొదటిపేజీ తరువాయి...** తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విట్టల్ నాయక్ గొడవకు దిగారు. తాను గత కొన్నేళ్ల నుండి ఉత్సవాలకు చందాలు కూడా ఇస్తున్న అని, తమలాంటి వారిని కాకుండా కొందరిని ముందు వరుసలో, మరీ కొందరిని స్టేజీ పై కూర్చో బెట్టడం ఏమిటీ అని రగడ చేశారు. మరీ కొందరు కూడా గొడవకు దిగడంతో పలువురు జోక్యం చేసుకొని సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు స్టేజీ పైన ఉన్న ఏమి అనలేరు. ముఖ్యంగా కొందరు ఔట్ డెటెడ్ నేతలు(ప్రజల్లో సానుభూతి కోల్పోయిన వారు)వారివారి పెద్ద నేతల వెంట వచ్చి నిర్వాకులు పిలువకపోయిన ముందు వరుసలో, లేక స్టేజీ పైకి వచ్చి కూర్చోవడంతో అసలు సమస్య వస్తుంది. ముఖ్యంగా చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెంట ఇద్దరు, ముగ్గురు నేతలు వచ్చి కూర్చోవడంతో తరచుగా ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. కొందరు భరీ తెగించి ఛీ.%ౌ%..లజ్జ%ౌ%లేకుండా వివిధ చోట్ల జరుగుతున్న కార్యక్రమాలల్లో ముందుగా వచ్చి కూర్చోవడం ఏమిటీ అని ఆయా పార్టీలకు చెందిన నేతలు ఘాటుగా విమర్శలు చేస్తున్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి నెంబర్ల దందా

**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని కొత్తగా నిర్మాణాలు చేపట్టిన యజమానులు తమ ఇంటి నెంబర్ కొరకు దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నంబర్ల కొరకు కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోయిన యజమానులు క్షేత్రస్థాయి అధికారిని కలిసి ఎలాగైనా తమకి ఇంటి నెంబరు వచ్చేలా చూడాలని ప్రాధేయపడగా. దీన్ని అదునుగా చేసుకొని అవసరాన్ని బట్టి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని తెలిపారు. వాళ్లు అడిగింది ఇవ్వకపోతే సవాలక్ష నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఇంటి యజమానులు అసహనం వ్యక్తం చేశారు. అన్నీ సక్రమంగా ఉన్న చిన్న చిన్న సాకులు చూపించి తమను ఇబ్బందుల గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చాలా ప్రాంతాలలో 60 గజాల ఇళ్ల స్థలాలను గతంలో ప్రభుత్వం కేటాయించింది. 60 గజాల ఇళ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించిన దానికన్నా స్థానికంగా ఉండే కొంతమంది ప్రజాప్రతినిధులు మిగిలిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి. నకిలీ పట్టాలను సృష్టించి ఇండ్ల నిర్మాణాలను చేపట్టారు. వాటి వివరాలు ఏమీ తెలియని అమాయకులు కొనుగోలు చేసి చేసుకున్న తర్వాత. ఇంటి నెంబర్లకు దరఖాస్తు చేసుకోగా బిల్ కలెక్టర్లు ఒక్కో ఇంటికి 50 నుండి లక్ష రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని 60 గజాల స్థలాలు నివసించేవారు ఆరోపిస్తున్నారు. మరి కొంతమంది పేదలను అడ్డుపెట్టుకొని మున్సిపల్ అధికారులకు అడిగినంత ముట్టజెప్పి ప్రభుత్వ స్థలాలకు ఇంటి నెంబర్లను పొంది ఇంటి నెంబర్లు ఆసరా చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారని వెల్లడించారు. ఇలా కబ్జా చేసిన స్థలాలకు రిజిస్ట్రేషన్ కూడా కావడంతో అట్టి స్థలాలను లక్షల్లో విక్రయించి అక్రమార్కులు కోట్ల రూపాయల సంపాదిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోని రెవెన్యూ శాఖపై ఉన్నత అధికారులు దృష్టి సారించి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**

కందుకూరు,మేజర్న్యూస్ ( అక్టోబర్ 03): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలు గెలిచి విజయ దుందుభి మోగించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. విజయ దశమి పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకులు కాకి దశరథ ముదిరాజ్, గౌర్రెంకల రామకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నోజిగూడ గ్రామ బీఆర్ఎస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు డిల్లీ జంగయ్య, ఎడ్ల కృష్ణ, జక్కుల మహేందర్, జి.గణేష్, కుమార్, ప్రభుదాస్, శ్రీశైలం, మహిపాల్ గౌడ్, విష్ణు, సత్తయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



కందుకూరు, మేజర్న్యూస్ (అక్టోబర్ 03): రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందగా తల్లి రెండుకాలు విరిగాయి. శుక్రవారం కందుకూరు పోలీష్టేన్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కె.సీతారం తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం సలార్‌పూర్ గ్రామానికి చెందిన నెనావత్ దేవేందర్, శిరీష భార్యభర్తలు కుమారులు సాత్విక్ రాథోడ్(3), ప్రణీత్‌లతో కలిసి మహేశ్వరం మండలం హర్షగూడ గ్రామం నుండి సలార్‌పూర్ గ్రామానికి బయలుదేరుతుండగా మార్గమధ్యలో కందుకూరు మండలంలోని అల్లిఖాన్‌పల్లి గేట్ సమీపంలో జియో పెట్రోల్ పంపు వద్ద ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొనడంతో సాత్విక్ అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుని తల్లి శిరీషకు రెండుకాళ్లు విరిగాయి. దేవేందర్, చిన్నకుమారుడు ప్రణీత్‌కు స్వల్పగాయాలు అయ్యాయని ప్రమాదంలో గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని, ప్రమాద ఘటన వద్దకు చేరుకుని కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు.

# మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

**– తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి – విగ్రహదాత జితేందర్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**







పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 03): మహాత్మాంగాధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో నూతన విగ్రహ దాత తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్. పద్మ – జితేందర్‌రెడ్డిలు మహనీయుడు, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహన్ని నూతనంగా ఏర్పాటు చేయడంతో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గాంధీ విగ్రహన్ని అవిష్కరించారు. అనంతరం జితేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. సత్యం , శాంతి అహింసా మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాధించిన జాతిపిత మహాత్మాగాంధి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్రాలు ప్రసాధించిన మహనాయకుడన్నారు.ప్రతి ఒక్కరు మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఇలాంటి మహనీయులను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని పలువురు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్,తాండూరు, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌లు ఆంజయ్య , బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాబివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి , సీనియర్ నాయకుడు డాక్టర్. సంపత్‌కుమార్,తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దేముల్ చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు నల్లా ఎల్లారెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహిర్ రవిశంకర్, తట్టెపల్లి పిఏసీఎస్ డైరక్టర్ మల్లేశం , పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెద్యాల ప్రవీన్‌కుమార్, మహిళ నాయకురాలు శోభరాణి, సుమిత్రాబాయి, బుజ్జమ్మ , మైనార్టి నాయకుడు రియాజ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు అంబరప్ప, విద్యాసాగర్, ఎర్ర బాలప్ప, శివరాం నాయక్, బాబుసింగ్, లక్ష్మన్ నాయక్ , నాయకులు కందనెల్లి కిరణ్ , జనగాం విజయకుమార్, మారేపల్లి హరిసుదన్‌రెడ్డి, దాసరి నర్సిములు, ఇందూరు మహేష్ , మంబాపూర్ ప్రకాశం, ఆనందచారీ , డీవై. నర్సిములు, నల్ల నర్సిరెడ్డి, నాగులపల్లి శేఖర్, నాగిరెడ్డి, గోపాల్‌పూర్ జైపాల్‌రెడ్డి, కోహీర్ గోపాలకృష్ణ, కోడి పెంటప్ప, ఆజంఖాన్, సత్తార్ ఖాన్,పోల రాజు, నహీం, గోపాల్ తో పాటు తదితరులు పాల్గోన్నారు. అనంతరం నూతన విగ్రహ దాత తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్. జితేందర్‌రెడ్డిని పెద్దేముల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి శాలువతో ఘనంగా సన్మానం చేశారు.

# పెద్దేముల్ , జనగాంలో దుర్గా మాతకు ఎమ్మెల్యే పూజలు





పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 03): పెద్దేముల్ మండలంలోని జనగాం, పెద్దేముల్ గ్రామాలల్లో గురువారం స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దుర్గా మాతలకు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణాలకు ధీటుగా మారు మూల గ్రామాలల్లో భక్తి భావం పెరుగుతుందని ఎమ్మెల్యే తెలియచేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహిర్ రవిశంకర్, తట్టెపల్లి పిఏసీఎస్ డైరక్టర్ మెల్లశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు నల్ల ఎల్లారెడ్డి, పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెద్యాల ప్రవీన్‌కుమార్, మైనార్టి నాయకుడు రియాజ్,నాయకులు దాసరి నర్సిములు, విద్యాసాగర్, ప్రకాశం, ఆనందచారీతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా విజయ దశమి వేడుకలు

## – జనగాంలో రావణసురుడి దహణం

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 03): విజయ దశమి (దసరా)పండుగలను మండలంలోని జనగాం, మంబాపూర్, పెద్దేముల్, గాజీపూర్, రుక్మాపూర్, గాజీపూర్, మారేపల్లి, నాగులపల్లి, రుద్రారం, గోపాల్‌పూర్, ఇందూరు, కందనెల్లి,తట్టెపల్లి, అడ్కిచెర్లతో పాటు తదితర గ్రామాలల్లో ప్రజలు గురువారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు.జనగాం గ్రామంలో పెద్ద ఎత్తున రావణసురుని దహణం చేశారు.పలు గ్రామాలల్లో పాఠశాలలు, దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు పురోహితులచే గ్రామ పెద్దలు పూజలు చేయించి ఒకరి కోకరు జమ్మి పంచుకుంటు పండుగ శుభకాంక్షలు తెలియచేశారు.కుల మత భేదం లేకుండా



పండుగల్లో అందరు పాల్గోన్నారు.ఏడాదికి ఓ రోజు జరుగు విజయ దశమి పండుగకు పట్టణాల నుండి పెద్ద ఎత్తున గ్రామాల వచ్చి ఒకరి కొకరు కలసుకోని పండుగ శుభకాంక్షలు తెలియచేసుకున్నారు.మూడు రోజుల పాటు పండుగను ఘనంగా జరుపుకుంటారు.



## ఘనంగా విజయదశమి వేడుకలు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3): కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తుంకిమెట్ల గ్రామంలో విజయదశమిని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ పద సేవా కార్యక్రమంతో శమీ పూజలో పాల్గొన్నారు. అదే విధంగా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ప్రతిష్టించిన దుర్గమాత విగ్రహ ఊరేగింపుతో శోభయాత్రను గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు.

# ఎంబిబియస్ సీటు సాధించిన రిపోర్టర్ కూతురు

**★తల్లి తండ్రుల ప్రోత్సహం.★పట్టుదల దీక్షతో**



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్03)మొక్కువోని దీక్షతో,తల్లీ తండ్రుల ప్రోత్సమంతో ఎంభీబియస్ సీటు సాధించినట్లు మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందినకొటపల్లిసంద్య తెలిపారు.వికారాబాద్ జిల్లా జనంసాక్షీ రిపోర్టర్ కోటపల్లి నరింములు కూతురు కోటపల్లి సంద్యఎంబీబియస్‌లో సీటు సాధించడంతో గ్రామస్తులు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుటి.సురేశ్,బిఆర్‌యస్ ఉపాధ్యక్షులు,డి అశోక్,నాయబ్‌గౌడ్,మాజీ జడ్పీటీసి,మధూకర్‌శంకర్‌లు సంద్యను సన్మానించి అభినందించారు. ఈసందర్బంగా సంద్య మాట్లాడుతూ తను మారు మూల గ్రామానికి చెందిన నేనుపట్టుదల ,ధీక్షతో ఎంబిబిస్,సీటు సాధించడానికి,తమ తల్లి తండ్రుల సహాయసాకారమేననీ తన తండ్రీ గత 30 సంవత్సరాలుగా రిపోర్టర్‌గా విధులు నిర్వయిస్తూప్రజలపక్షన పోరాటం చేస్తూన్నాడనీ,ఆయన కోరిక మెరకు తను కూడా పేదలకు మంచీ వైద్యం చేయాలన్నదే తన లక్ష్యమనీ సంద్య తెలిపారు.

# తుల్జా భవాన్ని మాతగా భవాని మాత



పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 03): మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ముగింపు చివరి దసరా పండుగ రోజు గురువారం తుల్జా భవాన్ని మాతను తుల్జా భవాన్ని మాతగా అవతరించి పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం పెద్దేముల్ మండల పెద్దెముల్‌తండాలోని తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు , నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు.2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్య వలననే ఏదైనా సాధించ వచ్చు

**బిఆర్‌యస్ ఉపాద్యక్షుడుడి.అశోక్**



మర్పల్లి (మేజర్‌న్యూస్ 03)రాజు ఆరాజ్యంలోనే పూజింప బడుతాడు కాని విద్యావంతుడు యావత్ ప్రపంచంలోనే పూజింప పడుతాడనీ,విద్యవలన ఏదైనా సాధించ వచ్చుననీ మర్పల్లిమండల బిఆర్‌యస్ ఉపాద్యక్షుడు డి.అశోక్ అన్నారు.మర్పల్లి మండలంలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన దనసిరి దివ్య ఇటీవలవిడుదలైనా గ్రూపస్ -1 ఫలితాలలో ర్యాంక్ సాధించి,జిల్లా ఏక్షైజ్ అసిస్టెంట్ ఫోస్టును,సాధించగా అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ గ్రూప్ 2లో ర్యాంకు సాధించి ఎంపిఇఓఫోస్టును సాధించారు. ఈసందర్బంగా గ్రామస్తులు,కాంగ్రెస్,నాయకులు టి.సురేశ్,బిఆర్‌యస్ మండల ఉపాధ్యక్షుడు డి.అశోక్‌లు సన్మానం చేశారు.ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వద్యవల్లనే ఏదైనాసాధించ వచ్చుననీ విద్యకు పేదరికం అడుడ కాదనీ పట్టుదల ధీక్ష ఉంటే చాలనీ వారుకొనియాడారు.నేడు సమాజంలో టీవిలు,సెల్‌ఫోన్లు విద్యకు అడ్డు పడుతున్నాయనీ తల్లీ తండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేలా చదువు క్రమశిక్షన పట్లతమ పిల్లను పెంచితే సమాజంతో పాటు తమ పిల్లలు జీవితంలో రానిస్తారనీ వారుసూచించారు.అభివృద్ధి చెందిన దేశాలలో 18 సంవత్సరాలు వచ్చేంత వరకు ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచుతారనీ నేడు మన దగ్గర ఫోను చేతికిచ్చి భోజనం చేయిస్తూన్నారనీఆయనఅన్నారు.దివ్య మర్పల్లి మండలానికే ఆదర్శమనీ అశోక్ అన్నారు.ప్రకాశ్ తను పేదల పట్ల చదువవు పట్ల చేసిన కృషి ఆయన పాప ఫలితం చూపించడం గర్వకారనం అని అశోక్ అన్నారు.నేడు యువత దివ్యను ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజులలో మరిన్న మంచి ఫలితాలు సాధించాలనీ సూచించారు.

# కన్నులపండువగా అమ్మవారి శోభాయాత్ర

## –ఆటాపాటలతో ఆకట్టుకున్న మహిళలు –భక్తులకు కనువిందుగా నిమజ్జనం







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః దేవిశరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లలోని రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి 11రోజుల పాటు నియమనిష్టాలతో పూజలు చేసి భక్తిని చాటుకున్నారు. దసరా పర్వదినం సందర్భంగా గురువారం అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. శోభయాత్రలో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ, కోలాటాలతో ఆకట్టుకున్నారు. శోభాయాత్రలో చిన్నారుల ప్రత్యేక నృత్య ప్రదర్శన, అమ్మవారి వివిధ రూపాల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో దక్కించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. అమ్మవారి చీరను దక్కించుకోవడం తాము అదృష్టంగా భావిస్తామని, ఏడాదిపాటు సంతోషాలతో వర్ధిల్లుతామని భక్తుల నమ్మకం. సాయంత్రం వరకు అమ్మవారి ఊరేగింపు సాగింది. చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి పుష్కరిణి(గుండం)లో నిమజ్జనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి, సున్నపు ప్రవీణ్,ప్రశాంత్, వడ్ల అనంద్, చిన్నెంకి శ్రీనివాస్, సాలె రవి, ప్రవీణ్‌చారి, మహేష్‌చారి,పొట్ట దయాకర్ గ్రామస్థులు భోజిరెడ్డి, అర్థ శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని గుండాల గ్రామంలో దుర్గామాత అమ్మవారి చీరలు వేలం రూ.9లక్షల 67వేలు పలికింది. కేసారం, పామెన, అల్లవాడ, దామరిగిద్ద, మల్కాపూర్, గొల్లగూడ గ్రామాల్లోని దుర్గామాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చేవెళ్ల గుండంలో నిమజ్జనం చేశారు.

## మహాత్ముడు ఆశయ సాధనను ఆదర్శంగా తీసుకోవాలి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయ్యాల శ్రీకాంత్



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 03): జాతిపిత మహాత్మగాంధీ శాంతి,అహింస మార్గాల ఆశయ సాధనను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయ్యాల శ్రీకాంత్ అన్నారు. గాంధీజీ 156 జయంతిని పురస్కరించుకుని మండలంలోని బేగంపేట్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఆద్వర్యంలో మహత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. భారత జాతిని ఏకతాటిపై తె చ్చి ఆంగ్లేయులపై శాంతి. అహింసలతో పోరాడి దేశానికి స్వాత ంత్ర్యం తెచ్చిన మహానీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన చూపిన బాట,ఆచరించిన విలువలను నేటి యువతరానికి ఆదర్శం కావాలన్నారు.అప్పుడే మనం కంటున్న కలలు భారత దేశానికి సాకారం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బలరామ్, మేకం కుమార్, మధపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రావణ దహనం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్03)దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో గురువారం రాత్రి రావణ దహన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జాతీయ బి సి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, గుర్రం కేశవులు, హరిప్రసాద్, నరసింహ, లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, మానయ్య, కండే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ఉషారాణికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) నార్సింగ్ మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలు రాజకీయ పార్టీ నాయకులు, మహిళా సంఘం సభ్యులు ఆమె వార్డు ప్రజలు తదితరులు. స్థానిక మహిళలు ఆమెకి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి..




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః మహత్మగాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మలిపెత్తి శంకర్ పాల్గొని వారి చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమేష్, సెక్రటరీ నాగరాజు కాచం, హైదరాబాద్ అవోపా సెక్రటరీ బద్రీనాథ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు దారం వేణుమాధవ్, జాయింట్ సెక్రటరీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కర్, మణికొండ ఆర్థిక కార్యదర్శి దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఐ భూపతిని కలిసిన స్థానక నాయకులు..



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః మణికొండ మున్సిపల్‌లోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కి నూతనంగా వచ్చిన డి.ఐ భూపతిని శుక్రవారం మణికొండ మున్సిపల్ నాయకులు సాయి రెడ్డి, ఆరిఫ్, లక్ష్మారెడ్డి, శివ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసిన నాయకులు...




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః దసరా పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపనల్‌లోని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె. రామక్రిష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మర్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొళు శ్రీరాములు, నార్సింగి మర్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి సన్నిధిలో షేక్ జహంగీర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

# జమ్మి చెట్టు పూజతో చీర్యాల ఆలయంలో విజయదశమి వైభవం





కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్, 3): విజయదశమి (దసరా) పర్వదినం సందర్భంగా చీర్యాల శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో జమ్మి చెట్టు పూజ (శమీ పూజ) ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ %డ% చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ స్వయంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,.. విజయదశమి అనేది చెడుపై మంచి గెలిచిన ఘనతను సూచించే పర్వదినమని అన్నారు. ఈ రోజున జరిపే జమ్మి చెట్టు పూజకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని, స్వామివారి ఆశీస్సులు అందరికీ శ్రేయస్సు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని దసరా పండుగను ఆరాధనాత్మకంగా జరుపుకున్నారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : పోచారం మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్ప స్వామి ఆలయం ముందు గ్రామ పెద్దలతో కలిసి గురువారం జెండా ఆవిష్కరణ, జమ్మి చెట్టు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు, చిన్ననాటి స్నేహితులతో కలిసి అలయ్-బలయ్ జమ్మి ఆకు పంచుకుని పరస్పరం దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ చెడు మీద మంచి సాధించిన పండుగగా అందరికీ స్ఫూర్తినిచ్చేలా జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఆనందం, ఐక్యత మరియు సానుకూలతను తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్ నాయక్, బోయినీ జంగయ్య యాదవ్, అల్వాల వెంకటేశ్ గౌడ్, నానావత్ రంజిత్ నాయక్, ఓరుగంటి హరీష్ గౌడ్, నల్లవెల్లి శివాజీ ముదిరాజ్, బాలగొని శ్రీనివాస్ గౌడ్, మొగుళ్ళ కృష్ణ గౌడ్, సాగర్ సంజిత్ యాదవ్, విశ్లావత్ రవి నాయక్, కాసుల శంకర్ గౌడ్, రాధారం బాలరాజ్, సగ్గు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి, భద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పోచారం మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తల బృందం మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని, సీఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డిని బోయినపల్లి లోని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై పరస్పర చర్చించారు అని తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలపై కూడా నాయకులు ఎమ్మెల్యేతో మాట్లాడారు అని చెప్పారు. అనంతరం భద్రారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ చెడు మీద మంచి గెలిచిన సాంకేత పండుగ. ప్రతి ఇంట్లో ఐక్యత, ఆనందం, సానుకూల వాతావరణం ఉండేలా పండుగను జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బండారి శ్రీనివాస్ గౌడ్, పన్నాల కొండల్ రెడ్డి, డొంకని బిక్షపతి గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, మహమ్మద్ అక్రమ్ అలీ, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



మోమిన్ పేట్, మేజర్ న్యూస్( అక్టోబర్ 03):ఈ దేవీ నవరాత్రులను పురస్కరించుకొని శుక్రవారం మోమిన్పేట్ మండల్ టేకులపల్లి గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఐక్యతతో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రుల దుర్గామాతను నిలుపుకొని తొమ్మిది రోజులు పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి ఆలయ ప్రాంగణం దుర్గామాత నామస్మరణతో మారుమ్రోగింది. పురోహితులు వేదమంత్రోచరణలతో అమ్మవారిని పూజించారు. అమ్మవారి భక్తులు అనేకమంది అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం పోసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి శోభాయాత్రలో భాజా బజంత్రీలు,భజనలు చేసుకుంటూ పోతురాజుల విన్యాసాలు నిర్వహిస్తూ అంగారంగా వైభోగంగా అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని పాడిపంటలు అష్టైశ్వర్యాలు ఆ గ్రామంలో తులతూగాలని అభివృద్ధితో ప్రజలందరూ ముందుకు రావాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రజలు కోరుకున్నారు.

# ఉదారతను చాటుకున్న కాసుల మహేందర్ గౌడ్ (చేవెళ్ల మహి)

- 4 ఏళ్లుగా కేసారం అమ్మవారి విగ్రహాన్ని ఇప్పిస్తున్న మహేందర్
- మహేందర్ దంపతులను సన్మానించిన ఉత్సవ కమిటీ



చేవెళ్ల,మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): కేసారం గ్రామ భవాని మాత యూత్ అసోసియేషన్ కు చేయూతనందిస్తూ నాలుగు సంవత్సరాలుగా అమ్మవారి విగ్రహానికి ఎంత ఖర్చు అయినా వెనకాడకుండా బిఎంవైఏ కి సపోర్ట్ చేస్తున్న కాసుల మహేందర్ గౌడ(చేవెళ్ళ మహి) కి అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. %దీహ్రూ% కి చేయుతనందిస్తున్న కాసుల మహేందర్ గౌడ మరియు వారి కుటుంబానికి ఎప్పటికి అమ్మవారి దివ్యా ఆశీస్సులు ఉండాలని ఉత్సవ సమితి సభ్యులు కోరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ దాత కాసుల మహేందర్ గౌడ్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు.

## మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన షఫీ



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):బీఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దంపతులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ అంటేనే చెడు పై మంచి సాధించడం. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కూడా మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పై నిత్యం పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు శుభాలు కలగాలని వారు కోరుకున్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు మాజీ కౌన్సిలర్, బ్రాండ్ అంబాసిడర్ చింతల రాజశేఖర్ మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిను బోయినపల్లి లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రజలందరికీ అభివృద్ధి, ఐక్యత, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# 24 గంటలు అందుబాటులో ఎంబీబీఎస్ డాక్టర్

### బషీరాబాద్‌లో వైఎంకే హాస్పిటల్ ప్రారంభం



బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : మండల కేంద్రంలోని వివేకానంద కూడలి వద్ద వైఎంకే మెడికల్ పక్కన నూతనంగా వైఎంకే హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎంకే హాస్పిటల్ ప్రోపరేటర్ మహేష్ కుమార్, డాక్టర్ నయిమ్ షేక్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలను దృష్టిలో అత్యధునిక సేవలతో వైద్య సేవలు అందించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



# ఘనంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం

### -గోవిందనామస్మరణతో మార్మోగిన చేవెళ్ల



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః దసరా నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా గురువారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి తెప్పోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతియేటా దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి 11రోజుల పాటు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీలక్ష్మివెంకటేశ్వరుడు ప్రతిరోజు వివిధ సేవల్లో భక్తులకు దర్శమిచ్చారు. దసరా పండుగ సందర్భంగా చేవెళ్ల గుండంలో నిర్వహించే తెప్పోత్సవం కార్యక్రమం ఆనవాయితీగా నిర్వహిస్తారు. తెప్పోత్సవం



కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చేవెళ్ల పుష్కరిణి భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమం మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ దేవర శ్రీధర్‌రెడ్డి,బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, పూజర్లు వామానాచార్యులు, కన్న,వాసుదేవ్‌చార్యులు, అనంత్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామస్థులు ఆగిరెడ్డి, బోజిరెడ్డి, తిరుపతిరెడ్డి, అర్థ శేఖర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆలూర్‌లో ఘనంగా దుర్గామాత ఊరేగింపు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సనాతన యూత్ గ్రూప్ సభ్యులు శేఖర్‌గౌడ్, ఆంజనేయులు యాదవ్‌ల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం కన్నులపండుగా నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనను ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాఘవేందర్, మదన్మోహన్, కుమ్మరి కృష్ణ, మాణిక్యం, శ్రీను, సారా వెంకటేష్, గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, మధుసూదన్‌గుప్తా అన్నారు. మున్సిపల్ పరిధిలోని దామరిగిద్ద వార్డులో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గాంధీజీ అచరించి చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. సత్యగ్రహమే ఆయుధంగా తెల్లదొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహానీయుడు గాంధీజీ అని కొనియాడారు. మహనీయులను స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో సమతాసైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, మాజీ వార్డు సభ్యులు బ్యాగరి అనిల్, ఏర్పుల అంజయ్య, బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు రాజు, గ్రామస్తులు ప్రతాప్‌రెడ్డి, రామరావు, ప్రభుగుప్తా, కిష్టయ్య, వెంకటేశం, మల్లేష్, మాల నర్సింలు, గ్రామస్తులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) : దసరా పండగ సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయదశమితో అందరి దశ మారాలని నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు రఘుపతి. దండేట్కర్ రవి, శేఖర్ రెడ్డి, నూతనగంటి శేఖర్, ఎండీ జానీపాష, వనపర్తి బద్రినాథ్ గుప్తా, చిందం జంగయ్య, చింతకింది వీరేష్ ముదిరాజ్, పున్నం రాము తదితరులు ఉన్నారు.

# దసరా శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు గుండు నర్సింగ్, శంకర్, శ్రీను, శ్రీశైలం, జగన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సైను సన్మానించిన మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దసరా పండగ సందర్భంగా ఏర్పాటుచేసిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న పహాడి షరీఫ్ ఎస్సై లక్ష్మయ్యను, మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



కందుకూరు,మేజర్‌న్యూస్( అక్టోబర్ 03):శరన్నవరాత్రులు ప్రత్యేక పూజలందుకున్న అమ్మవారి నిమ్మజ్జనం వైభవంగా నిర్వహించారు.మండలంలోని కటికపల్లిలో అక్కెనపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాత భవానిమాత శోభయాత్రలో డప్పు వాయిద్యాలు, డోలు చప్పుల్ల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు నూకం నరేష్,ఎంట్ల వంశీ, బుర్రకాయల బాలకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 03): తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కందుకూరు మండలం బాచుపల్లి గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి నియమితులయ్యారు.విజయదశమి సందర్భంగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు పాండురంగారెడ్డి తెలిపారు.ఈసందర్భంగా జాగృతి లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించడం, సామాజిక న్యాయం, సమానత్వం,అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో సామాజిక,ఆర్థిక అసమానతలను తగ్గించి అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోయే వ్యవస్థను నిర్మించడం జాగృతి లక్ష్యమన్నారు.తెలంగాణ సాధనకోసం అందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని, ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం పని చేయాలని కవిత చూచించినట్లు కప్పాటి తెలిపారు.పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణకోసం కవితమ్మ ఆదేశించిన విధంగా రాష్ట్రంలో పేదలవైపు నిలబడి పోరాటం చేస్తూ సామాజిక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అధ్యక్షురాలు ఆదే శం మేరకు క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తామని కాప్పాటి పేర్కొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

★పరస్పరం ఢీకొన్న బైకులు ★ముగ్గురు యువకులు మృతి
★మరో యువకునికి గాయాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 01):పరస్పరం రెండు బైకులు ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందారు. మరో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన కొండ రామకృష్ణ కుమారుడు, కొండ అరుణ్ (24) తన పల్సర్ బైక్ పై బుధవారం సాయంత్రం 6 గంటలకు పెద్ద గోల్కొండ లోని బంధువుల ఇంటికి నుంచి తుక్కుగూడ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో తుక్కుగూడ ప్రాంతానికి చెందిన ఇస్లావత్ నరేష్ కుమారుడు మోహన్ (18), రామావత్ నర్స కుమారుడు సిద్దు (17), ఇస్లావత్ సేవియా కుమారుడు సింహాద్రి (17) లు యూనికాన్ బైక్ పై తుక్కుగూడలో షాపింగ్ చేసుకొని హర్షగూడకు వస్తున్నారు. నిర్లక్ష్యంగా, మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ, ఔటర్ సర్వీస్ రోడ్డులోని పివిఆర్ క్రికెట్ గ్రౌండ్ సమీపానికి రాగానే రెండు బైకులు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో అరుణ్, సిద్దు, మోహన్ లు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. సింహాద్రికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పహడి షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై దయాకర్ రెడ్డి లు ఘటన స్థలానికి చేరుకొని గాయాలకు గురైన సింహాద్రిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దసరా పర్వదినం చెడుపై మంచి గెలుపుకు ప్రతీక :ఎంపీ ఈటల రాజేందర్



## మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి శుభాకాంక్షలు

మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (అక్టోబర్, 3): దసరా పర్వదినం సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ,.. దసరా పండుగ చెడుపై మంచి గెలుపునకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో కలసి ఉత్సవాలను జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, దాత్రికా స్వప్న, రామక్కపేట రవీందర్ రెడ్డి, ఎండి జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి శామీర్‌పేట మండల వ్యాప్తంగా ఘనంగా విజయదశమి వేడుకలు

## గ్రామాల్లో జమ్మి పూజలు - రావణ దహనంతో సందడి





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 3): ఉమ్మడి శామీర్‌పేట మండల వ్యాప్తంగా గురువారం దసరా (విజయదశమి) వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో గ్రామ పెద్దలు జాతీయ జెండాను ఎగరవేసి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పాలపిట్టను చూడడానికి గ్రామస్తులు డప్పు వాయిద్యాల నడుమ కొత్త బట్టలు ధరించి జమ్మి చెట్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తూముకుంట మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో, దేవరయంజాల్ గ్రామంలో మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, భక్తుల సందడితో ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# ప్రాణాలు తీసిన అలుగు దగ్గర సరదా...

▶▶ అదుపుతప్పి చెరువులో మునిగిన ఇద్దరు విద్యార్థులు ▶▶ బయటకు తీసేలోపే ప్రాణాలు కోల్పోయిన బాలికలు ▶▶ అల్లిఖాన్ పల్లిలో ఘటన ▶▶ మిన్నంటిన రోదనలు... గ్రామంలో అలుముకున్న విషాధ ఛాయలు ▶▶ మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంఈవో, మండల నాయకులు









వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): గ్రామ చెరువు అలుగు పారడంతో అలుగు అందాలు చూడడానికి తోటి స్నేహితులతో కలిసిఎంతో ఆసక్తితో చెరువుకు వెళ్లారు. అలుగులో సరదాగా కాస్సేపు ఆడుకుందా మనుకున్నారు. అడుతూ ప్రమాద వశాత్తు చెరువులోకి జారిపడి ఇద్దరు స్నేహితులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనవికారాబాద్ జిల్లా దుద్యాల్ మండల పరిధిలోని అల్లిఖాస్పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.గ్రామస్తులు, కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సమీపంలో ఉన్న చింతల్
చెరువుల ఇటీవలే వర్షాలకు జోరుగా అలుగు పారుతుంది. దసరా సెలవులు శుక్రవారంతోముగుస్తుండడంతో అందరం కలిసి చెరువు అలుగు చూసొద్దం అని గ్రామానికి చెందిన 20 మందిస్నేహితులు(బాలికలు) అందరు కలిసి తమ తమ సైకిళ్లపై చెరువు దగ్గరకు చేరుకున్నారు. చెరువుల అలుగు పారుతుండడంతో పారుతున్న నీరు చూడడానికి చాలా అందంగా కనిపిండంతో సరదాగా అలుగులో అడుకుందామని 20 మంది స్నేహితులు కలిసి కట్టుగా మాట్లాడుకున్నారు. చెరువు అలుగులో అందరు కలిసి నీటిలో సరదాగా అడడం ప్రారంభించారు. మాకు ఈత వచ్చు అనే నమ్మకంతో ఊదరి రాములు, లక్ష్మీ దంపతులకు కూతురు ఊదరి ప్రణతి (13), కొత్తపల్లి పాండు. అరుణ దంపతుల కూతురు కొత్తపల్లి రుక్షిత(12)లు అలుగు దాటి కొద్ది దూరం నీటిలో ఈత కొట్టడానికి ప్రయత్నించారు. అలుగు సమీప దూరంలోనే పెద్ద గుంత ఉందనే విషయం గ్రహించలేకపోవడంతో గుంతలో మునిగిపోయారు. ఆ ఇద్దరు నీటిలో మునిగినట్లు చూసిన ఊదరి ప్రణతి వాళ్ల అక్క నందిని ఇతర స్నేహితులకు విషయం చెప్పింది. మిగత పిల్లలందురు గట్టిగా అరవడం, ఏడవడం మొదలు పెట్టారు. అక్కడే కొద్ది దూరంలో గ్రామానికి చెందిన వారు బట్టలు ఉతుకుతున్నారు. పిల్లలు అరుపులు, ఏడుపులు విని వెంటనే అక్కడికి చేరుకుని గ్రహించగా ఇద్దరు పిల్లలు పూర్తిగా నీటిలో మునిగిపోయారు. ఏం చెయ్యాలో అర్థం కాక అందరు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. వారిని నీటిలో నుండి తీసేందుకు మగవారు అందుబాటులో లేకపోవడంతోఎవ్వరినైన తీసుకుకొద్దమని నందిని చెరువు అలుగుకు కొద్ది దూరంలో దుద్యాల్ నుండి అల్లిఖాస్పల్లికి వెళ్లేరోడ్డు వైపు పరుగెత్తుతుంటే అటుగా వెళ్తున్న గ్రామానికి చెందిన యువకులు గ్రహించి విషయం తెలుసుకునివెంటనే చెరువు వద్దకు చెరుకున్నారు. నీటిలో మునిగిపోయిన ప్రణతి, రుక్షితలను బయటకు తీశారు.అప్పటికే ఇద్దరు కూడ మృతి చెందారు. దీంతో అక్కడి స్నేహితులు ఆర్థనాదాలు అందరి హృదయాలనుకలిచివేశాయి. దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఊదరి ప్రణతి (13) 9వ తరగతి, కొత్తపల్లిరుత(12) 8వ తరగతి చదువుతున్నారు. చిన్నారుల మృతిని చూసి గ్రామస్తుల రోదనలుమిన్నంటినాయి. బాలికల మృతి పట్ల గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.నిత్యం కలిసి పాఠశాలకు వెళ్లే వారు...ఊదరి ప్రణతి(13), కొత్తపల్లి రుక్షిత(12) ప్రతి రోజు చదువుకోవడానికి అల్లిఖాస్పల్లి నుండి దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలిసి వెళ్లేవారని, పాఠశాలలో సైతం కలిసి భోజనం చేసేవారని, ఎంతో మంచి స్నేహితులుగా ఉండేవారని గ్రామానికి చెందిన తోటి విద్యార్థులు చెబుతున్నారు. తరగతు వేరైన ఎంతో ఆప్యాయతగా ఉండే వారిద్దరు సైతం ప్రాణాలు కూడ కలిసి కోల్పోవడం అందరిని కలిచివేసింది.విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి విజయ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామానికి చేరుకుని విద్యార్థుల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరగతలో కూడ మంచిగా చదివే వారని,ఇలాంటి విద్యార్థులను కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు.

మండల నాయకుల పరామర్శ...

విద్యార్థుల మృతి పట్ల మండలానికి చెందిన నాయకులు పలువురు నాయకులు గ్రామానిని చేరుకుని వారి కుటుంబాలను పరామర్శించారు. విద్యార్థుల మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరమర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వెంకటయ్య, కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, హకీంపేట్ నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేటి సమాజానికి గాంధీ ఆదర్శప్రాయుడు : మాజీ సర్పంచ్ జాం రవి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 3): దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీజీ నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి అన్నారు.గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ 156వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాం రవి మాట్లాడుతూ,.. యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, జెర్రిపోతుల నర్సిములు, గణేష్ గుప్తా, వేణుగోపాల్, తూము శ్రీశైలం, సురేష్, ఇరుమయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విధానాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం : మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 3): గాంధీజీ వి ధ ా న ా ల ు ప్రపంచానికే స్ఫూర్తి దాయకమని అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సి పాలిటీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుర్క కు మార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జగదీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేశ్ యాదవ్‌కు కాంగ్రెస్ నేతల దసరా శుభాకాంక్షలు

### నియోజకవర్గ అభివృద్ధి కృషికి హామీ



షామిర్ పేట పెజర్ న్యూస్, మేజర్ న్యూస్ (అక్టోబర్,3): మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు వజ్రేశ్ యాదవ్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ,.. దసరా పర్వదినం చెడుపై మంచి గెలుపు సాధించిన ఘనతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు తన వంతు సేవ చేయడమే తన లక్ష్యమని, అభివృద్ధి పథంలో కాంగ్రెస్ పార్టీ కృషి కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిపేట శ్రీనివాస్, దోసకాయల వెంకటేశం, ఏఎంసీ డైరెక్టర్ తునికి బిక్షపతి, వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ నిర్మల ప్రసాద్, గుర్రం బసవ రెడ్డి, తునికి రమేష్, సంగిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అహింస-శాంతి మార్గం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీ : జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 3):అహింస, శాంతి మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీ అని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. గురువారం మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ,.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్మోహన్, పంచాయతీరాజ్ ఏఈఈ నిషా రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి








కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 3 ): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి రాత్రి రోడ్డు మార్గంలో కొడంగల్ పట్టణంలోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. రాత్రి తన నివాసంలో బస చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కొడంగల్‌కు తరలి వచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు. పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి కార్యకర్తలతో అప్యాయంగా పలకరించారు. అనంతరం హెలిక్యాప్టర్‌లో హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు.

### టీపీసీసీ ప్రతినిధి నివాసంలో సీఎం

సీఎం రేవంత్‌రెడ్డి విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొడంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రతినిధి, వక్ఫ్ బోర్డు సభ్యుడు ఎండీ.యూసుఫ్ నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు సీఎం హాజరయ్యారు. సీఎంతో పాటు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొడంగల్ పట్టణంలోని సీఎం నివాసం, అంబేద్కర్, వినాయక చౌరస్తాతో పాటు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని హైవే పోలీస్‌స్టేషన్ వరకు బందోబస్తుతో నిఘా ఏర్పాటు చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**-దసరా విశేష్ చెప్పిన ఎమ్మెల్యే బుయ్యని - పలువురు నేతలతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే**



తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 3):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శుక్రవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు చెప్పారు. సీఎం సొంత నియోజకవర్గం ఐన కొడంగల్ లోని ఆయన నివాసంలో కలిశారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో పార్టీ సీనియర్ నేతలైన దార సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, మైపాల్ రెడ్డి, కోర్వర్ నగేష్, తదితరులతో కలిసి శుభాకాంక్షలు చెప్పారు.అలాగే తాండూరు నియోజకవర్గం కు చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు నేతలు పెద్ద సంఖ్యలో లో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## నేడే అలాయ్ బలాయ్ కార్యక్రమం...




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర సంస్కృతికి అద్దం పట్టేలా విజయ దశమి ఉత్సవాల తదనంతరం అలయ్ బలాయ్ జరుపుకోవడం ఆనవాయితీ కాగా ఈ వేడుకలను మణికొండ మున్సిపల్ విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శని వారం 4వ తేది సాయంత్రం 4 గంటల నుండి 7 వరకు జరు పబడును అని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్ మహత్మ గాంధీ పార్కు సమీపానగల ప్రో. జయశంకర్ పార్కులో నిర్వహించే అలాయ్ బలాయ్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## తాండూరు నియోజకవర్గంలో "తగ్గేదేలే" అంటున్న ముగ్గురు రాజకీయ పెద్ద కాపులు

- దసరా వేడుకల్లో ఒక్కరికి ఒక్కరు పలకరించుకొని పట్నం,బుయ్యని, పైలెట్‌లు
- గత దసరా వేడుకల్లో చిరునవ్వులు చిందించిన ముగ్గురు పెద్ద కాపులు
- ఒక్క ఏడాదిలో ఎన్నో మార్పులు
- కుర్చీలకోసం వేడుకల్లో రగడ
- ఎక్కడ చూసిన పెద్ద కాపుల చర్చ



**గత ఏడాది దసరాలో చిరు నవ్వులు చిందించిన ముగ్గురు కాపు నేతలు.**



తగ్గేదే లేదు అన్నా విదంగా ముగ్గురు పెద్దలు.

తాండూరు మేజర్ న్యూస్:(అక్టోబర్ 3) వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పాత తాండూరులో గల బోనమ్మ అమ్మవారి ఆలయంలో రెండు రోజుల క్రితం జరిగిన దసరా పండుగ వేడుకల్లో రకరకాల సీన్స్ కనిపించాయి.ఈ దసరా వేడుకల్లో ముఖ్యంగా రాజకీయ పెద్దలైన ముగ్గురు పెద్ద కాపులు ఒక్కరిని ఒక్కరు పలకరించుకోకుండా ఏడ మొహం పేడ మొహంగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి లు ఎవరికీ ఎవరం "తగ్గేదే" లేదు అన్న రీతిలో వ్యవహారించారు.ప్రతి ఏటా మాదిరిగా దసరా పండుగను ఇక్కడి బోనమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసి జమ్మి తెంపే కార్యక్రమం చేపట్టి ప్రముఖులతో పాటు అన్నీ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,తదితరులు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరైవుతుంటారు.ఒక్కే వేదికపై ముగ్గురు నేతలు కూర్చొని ప్రసంగాలు చేసిన పలకరింపులు చేసుకోలేరు.గత ఏడాది జరిగిన దసరా వేడుకల్లో ముగ్గురు కాపు నేతలు చిరు నవ్వులు చిందించారు. ఒక్క ఏడాదిలోనే ఇన్ని మార్పులా అని పలువురు చర్చించుకున్నారు.ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,లోకల్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనప్పటికి ఎవరి దారి వారిదే అన్నట్లు గా ఉన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే బద్ద శత్రువులుగా మారారు అని చెప్పవచ్చు.ఇక తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు గతంలో ఎమ్మెల్యే గా మహేందర్ రెడ్డి పైన గెలుపొందడం, గత ఎన్నికల్లో మనోహర్ రెడ్డి పై ఓటమి చెందారు.లోకల్ బాడీ ఎన్నికల హడావుడి ఇప్పుడు కనిపించడంతో రాజకీయ పార్టీలకు చెందిన శ్రేణుల దృష్టిముగ్గురి నేతలపై ఉంటింది అని చెప్పవచ్చు.ఈ వేడుకల్లో కూడా తగ్గేదే లేదు అన్న విదంగా కనిపించరు అని చర్చ సాగింది.ఇదిలా ఉండగా వేడుకల్లో భాగంగా స్టేజీ పైన కూర్చోవడానికి సరైన విదంగా కుర్చీలు వేయలేరు అని పలువురు రగడ చేశారు.అడ్డమైన వారినిపైన కూర్చొబెట్టి ఉత్సవాల కోసం చందాలు ఇచ్చే వారికి కనీసగౌరవం ఇవ్వడం లేదు అని మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ విట్టల్ నాయక్ రగడ చేశారు,ఉత్సవాలకు పెద్ద మొత్తం లో చందాలు వసూళ్లు చేసి సరైన సౌకర్యాలు కల్పించడం లేదు అని కొందరు యువకులు కూడా హంగామా చేశారు. ముగ్గురు పెద్దలు మాత్రం ఎప్పుడు ఎప్పుడు వెళ్ళిపోదాం అనే ఆత్రుతతో ఉన్నారు అని పలువురు పేర్కొన్నారు.ఔట్ డేటెడ్ లీడర్స్ గా పేరు ఉన్న కొందరు నేతలు ముందు వరుసలో వచ్చి కూర్చోవడం ఏమిటీ అని సర్వత్రా విమర్శలు కూడా వస్తున్నాయి.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 03): మండలంలోని కటికపల్లికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నూకం నరేష్, ఎంట్ల వంశీలు వినతిపత్రం అందించారు. గ్రామానికి వచ్చే రహదారి గుంతల మయంగా మారిందని, రాత్రి సమయాలల్లో తరచు ప్రయాణికులకు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని సబితారెడ్డి వివరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే ఇబ్రాహింపట్నం ఆర్ఎం సుధాపరిమళతో పోన్‌లో మాట్లాడి కటికపల్లి గ్రామానికి బస్సు పంపాలని ఆదేశించారని వారు తెలిపారు.ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డికి కృతజ్ఞలు తెలిపారు.



## సబితమ్మకు దసరా శుభాకాంక్షలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03):దసరా పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, కాత్రగడ్డ వాసు బాబు, పల్లపు భీమయ్య, మారుతి, కార్తీక్ తదితరులు దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుబ్బంపల్లిలో ఘనంగా విజయ దశమి వేడుకలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:3): జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఘనంగా బతుకమ్మ పండుగ ను, విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుబ్బం పల్లి లో ఘనంగా దుర్గా మాత కు గ్రామస్థులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. విజయ దశమి దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా సాయంత్రం సమయములో గ్రామస్థులు. రెండు గ్రూపులుగా వెళ్లి మొదటగా గ్రామసమిపములో ఉన్న గుబ్బం విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామములో నీ రచ్చకట్ట వద్ద వేప చెట్టుకు జండా ఎగుర వేశారు. అక్కడి నుంచి నేరుగా హనుమాన్ ఆలయం వద్ద జమ్మి చెట్టు దగ్గర పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులను ( బంగారం) ను ఒకరికొకరు పెట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు పెద్ద రాంరెడ్డి, మాజీ ఎం పి టి సి. బండి లక్ష్మి నారాయణ, మాజీ ఎం పి టి సి. పులి మద్ది గోపాల్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ. జంగయ్య, మాజీ ఎం పి టి సి. బండి గోపాల్, ఈ. గోపాల్, కే. శ్రీనివాస్ రెడ్డి, పి. కె. నర్సింలు, గ్రామ బి సి సేన అధ్యక్షుడుపి. కె రమేశ్, ఉప్పర. పద్మయ, పూజారి నర్సింహులు, ఎం. రవీందర్ గౌడ్, జి. గోపాల్ రెడ్డి, జి. ప్రతాప్ రెడ్డి, కిష్టారెడ్డి, హనుమంత్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, పి, వెంకటేశ్. సిద్ధార్థ, జి. సురేందర్ రెడ్డి, సి కే శ్రీనివాస్. సి కే. శేకర్. ఎస్. శేకర్, నవీన్ రెడ్డి, సంజీవ రెడ్డి. ఇంకా గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్‌లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): అమ్మవారి మండపాల వద్ద ఆ కంపించే, మెర్పించే అలంకరణలతో జనసందడి చైతన్యంతో రూపొందించబడితున్న భక్తి శ్రద్ధలతో దుర్గమ్మ శరన్నవరాత్రి పూజలలో పాల్గొనడం ఆనందంగా ఉందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అంతటా దేవి శరన్నవరాత్రుల సందడి నడుస్తోంది. ఈ సందర్భంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ రామాంజనేయ భక్త సమాజం జీవ యూత్ బడంగ్ పేట్ గట్టు మహిపాల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బుధవారం సందర్శించారు. ఆమెకు మండపాల నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. 9వ రోజున సిద్దిదాత్రి అమ్మవారిగా ఆరాధిస్తారని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అవతారంలో అంగరంగ వైభవంగా అలంకరించబడిన అమ్మవారిని దర్శించుకుని, ఎమ్మెల్యే పుష్పార్చన చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు ఎమ్మెల్యే సబితా రెడ్డికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. పాల్గొన్న భక్తులందరిలో ఉత్సాహం ఉరకలెత్తింది. మండపాల వద్ద దీపాలతో వెలిగిన ఆధ్యాత్మిక వాతావరణం, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాహలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్, మీర్పేట్



మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన అనుబంధ సంఘాల అధ్యక్షులు, బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, స్థానిక నాయకులు కర్రే బల్వంత్, పుట్టగోళ్ళ సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు సాయి, చందు, గట్టు బాలకృష్ణ, తదితరులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లెలగూడలో ఘనంగా ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ దసరా వేడుకలు





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): జిల్లెలగూడ గాయత్రీ నగర్ '%శ%' రోడ్ లైబ్రరీ బిల్డింగ్ దగ్గర ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు శోభాయమానంగా జరిగాయి. ఫెడరేషన్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జమ్మి పూజ, రవాణాదహనం, బతుకమ్మ బహుమతుల పంపిణీ ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయిని అన్నారు. వందలాది మంది మహిళలు, కాలనీ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత భక్తి, ఆనందాలతో నింపారు.

ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ట్రెజరర్ ప్రేమ్ చంద్రా రెడ్డితో పాటు సభ్యులు నాగేశ్వర్ రావు, శ్రవణ్, పద్మాచారి, వెంకటయ్య, శాంతమూర్తి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫెడరేషన్ మహిళా విభాగ సభ్యులు మాలతి, సునీత, జయశ్రీ, చందన, సునంద తదితరులు చురుకుగా పాల్గొని బతుకమ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఫెడరేషన్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కేశంపేటలో ఘనంగా దసరా వేడుకలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03): కేశంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో దసరా పండుగ వేడుకలను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ప్రజలు బ్యాండు మేళాలతో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయానికి తరలివెళ్లి పూజారి వెంకటేశ్వరశర్మ సారథ్యంలో స్వామి వారితో పాటు జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో మహిళలు, యువకులు, ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు ఆడి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనం



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03): కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం భక్తులు దుర్గాదేవి నిమ జ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. గత 11 రోజులుగా వివిధ రూపాల్లో ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గా మాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి 11 చీరలకు వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో చీరలను దక్కించుకున్న భక్తులను దుర్గామాత మాలధారణ గావించిన స్వాములు సన్మానించి చీరలను అందజేశారు. అమ్మవారి లడ్డూ వేలంపాటలో గ్రామానికి చెందిన జంగాచారి 61 వేలకు దక్కించుకున్నారు. దుర్గామాత మండపంలో దుర్గామాత వేశధారణలో 11 మంది చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు రమణగౌడ్, దుర్గామాత భక్తులు కుక్కల యా దయ్య, మంచె వెంకటయ్య, శివాజీ, బెస్త యాదయ్య, భైకని శేఖర్, శేఖర్‌రెడ్డి, కడియాల యాదయ్య, పిట్టల సాయిలు, ఉజ్వల్, పాండుగౌడ్, రొయ్యల అంజనేయులు, రాజేష్, హనుమాన్‌లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుక దసరా పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని మొండి గౌరెల్లి లో ఘనంగా నిర్వహించారు. మొండి గౌరెల్లి మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు ఎట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మల్ రెడ్డి రంగారెడ్డి పుట్టినరోజు వేడుక గురువారం గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బాణా సంచా శబ్దాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, సాంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు జరుగుతున్నాయని, నియోజకవర్గం లో అర్హులైన ప్రజలకు న్యాయం చేకూరడానికి, ఎమ్మెల్యే మల్ రెడ్డి ఎంతో కృషి చేస్తూ, పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య, సంగం రవి, రాజేందర్ రెడ్డి, వి శ్రీనివాస్, ముత్యాలు రెడ్డి, గుడాల రాములు, మేకల కృష్ణయ్య, కుమ్మరి వెంకటయ్య, ఎట్టి నర్సింహా, మస్కురీ బుగ్గయ్య, కుంటి రాములు, ఐలేష్, శివ, జగన్, మహేందర్, రాజశేఖర్, భాను చందర్, ఎట్టి జంగయ్య, మర్పల్లి బాలరాజు, మల్లా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మన్ అలయ్ బలయ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03) దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శుభా కాంక్షలు తెలిపి. జమ్మి ఆకు ఇచ్చి అలయ్ బలయ్ చేసుకున్నా గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్.

# ఘనంగా దుర్గా మాత నిమర్జనం



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03)ః దోమ మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి గ్రామంలో నవ రాత్రుల అనంతరం శుక్రవారం దుర్గమాత విగ్రహ నిమర్జన కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్దలతో జరిగింది. తొమ్మిది రోజుల పాటు రోజుకో రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన మాత ఉత్సవాలు చూడ ముచ్చటగా జరిగాయి. ఈ కార్యక్రమలో దొంగ ఎంకేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పి. సైదులు, విద్యార్థులు,మహిళా మణులు, గ్రామస్తులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయురాలు మృతి



వికారాబాద్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 3):వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డిపేట్ కు చెందిన ఫాతిమా బేగం గుండెపోటుతో సెప్టెంబర్ 30న మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే శివారెడ్డిపేట్ కు చెందిన కనీస్ ఫాతిమా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. అయితే ఆమె సెప్టెంబర్ 30న గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆమెకు చిన్నపిల్లలు ఉండడంతో కుటుంబ భారమై పోయిందని ప్రభుత్వం ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని మృతురాలి బందువులు కోరుతున్నారు.